తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక





హైదరాబాద్ గురువారం 26 - 02 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 6


# లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కష్టపడి చదవాలి

## టెన్త్ స్టూడెంట్స్‌కు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ప్రజావారధి/శాలిగౌరారం**

విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి అనుకున్న లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ కోట్ల సాయికిరణ్ అన్నారు. శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో బుధవారం




లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై, వ్యక్తిత్వ వికాసం, డ్రగ్స్ నిర్మూలన, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన మెలకువలపై ట్రైనర్ సాయి కిరణ్ విద్యార్థులకు చక్కటి అవగాహన కలిపించారు. మంచి అలవాట్లు, సమయపాలన, నైతిక విలువలు,ఆత్మవిశ్వాసం అనేవి విజయానికి బాటలు వేస్తాయన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దల పట్ల గౌరవం, కృతజ్ఞతభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు జంకు ఫుడ్ తినడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని, పౌష్టికహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుండి మనసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ డిసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు సంధ్యారాణి, సంధ్య, పీడీ బొడ్డు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.